క్లుప్తంగా

మిల్లెట్స్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పర్యవేక్షకురాలు

కరీంనగర్: పోషకాహార వారోత్సవాల్లో భాగంగా మోతాజ్‌ఖాన్ క్లస్టర్‌స్థాయి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పోషకాహారం, మిల్లెట్స్‌పై అవగాహన కల్పించారు. మిల్లెట్స్ ఉపయోగాలు, రోజువారీ పోషణ మెరుగుపర్చుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం ముస్తాఫా, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు వి.అరుణ, అంగన్‌వాడీ టీచర్స్ శిరీష, జ్యోతి, కవిత, విజయలక్ష్మి, శ్రీదేవి, ధనలక్ష్మి, శోభారాణి, తాయభపాతిమా పాల్గొన్నారు.

బాలామృతంతో శారీరక ఎదుగుదల



పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ నిర్మల

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం బొమ్మకల్ పంచాయతీ పరిధిలోని ప్రియదర్శినికాలనీ, తీగలగుట్టపల్లి, నగునూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో జరిగిన సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల పాల్గొన్నారు. చిన్నారుల శారీరక ఎదుగుదలకు బాలామృతం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. మిల్లెట్స్‌పై తల్లులు, గర్భిణులు, బాలింతకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



విగ్రహాలు పంపిణీ చేస్తున్న జయపాల్‌రెడ్డి

కరీంనగర్‌టౌన్: పర్యావరణ సంరక్షణ దిశగా భరోసా స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ టవర్‌సర్కిల్‌లో సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు, పూజా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న సంస్థ నిర్వాహకుడు నాగరాజు ఏటా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు నాగరాజు, వేణుగోపాల్, శ్రీనివాస్, రజితరెడ్డి, అనిల్, వేణుగోపాల్, సతీష్, వెంకన్న, వసంతరావు, నటరాజ్, శ్రీనివాస్ రెడ్డి, గౌతం, రాంరెడ్డి పాల్గొన్నారు.


ఘనంగా మహిళా కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం



జెండావిష్కరణ చేస్తున్న సత్యప్రసన్నరెడ్డి

కరీంనగర్‌టౌన్: అఖిల భారత మహిళా కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా డీసీసీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి హాజరై పార్టీ పతాకం ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... మహిళలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పూర్తిస్థాయిలో బూత్, గ్రామ, మండల, జిల్లా కమిటీలను వేసి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు భారతమ్మ, సంధ్య, సత్యా, లావణ్య, కవిత, పుష్ప, పద్మ, దేవేంద్ర, సుజాత, కవిత, సునీత, అనుష, రజిత, మాలోతు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి కళ్లు సజీవం



విద్యానగర్(కరీంనగర్): పట్టణంలోని గోదాంగడ్డకి చెందిన శతాధిక వృద్ధురాలు పత్తెం కమలమ్మ మృతిచెందగా ఆమె కోరిక మేరకు ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సిబ్బంది ఆమె కళ్లను సేకరించి హైదరాబాద్‌లోని కంటి ఆసుపత్రికి పంపించారు. కార్యక్రమంలో కుమారుడు మారుతిరెడ్డి, విజయలక్ష్మి సాయిమనోహర్ రెడ్డి, నలిమెల హేమలత, కొత్త పుష్పలత కృష్ణారెడ్డి, ఐతం వినోదకృష్ణమూర్తి, బండారి విజయలక్ష్మీశ్రీనివాస్, కర్ర ప్రసన్నరాణిరాజశేఖర్, కోల లావణ్యఅన్నారెడ్డి పాల్గొన్నారు.



బోయవాడలో సిద్ధమవుతున్న మండపం



గంజ్‌లోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద..



టవర్ సర్కిల్‌లో..

సందడి షురూ..

- గణపతి బప్పా వస్తున్నారు
- నగరంలో వినాయక చవితికి ముమ్మురంగా ఏర్పాట్లు
- మండపాల నిర్మాణంలో నిర్వాహకులు

కరీంనగర్‌కల్చరల్: కరీంనగర్‌లో వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకోని గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు పనులు వేగంగా జరుగుతున్నాయి. 18న వినాయక చవితి ఉండటంతో ఆయా మండపాల నిర్వాహకులు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి పలు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కలెక్టరేట్, మున్సిపాలిటీలో ప్రత్యేక సమావేశం నిర్వహించి నిర్వాహకులను అప్రమత్తం చేశారు. ప్రతి మండపం వద్ద పోలీసు నిఘా, నిమజ్జనానికి చెరువులు, కుంటలు వద్ద గజఈతగాళ్లను ఉంచేందుకు అధికారులు తగుచర్యలు తీసుకుంటున్నారు. జిల్లా యంత్రాంగం ఉత్సవాలకు కార్యాచరణ రూపొందిస్తోంది.

పెరిగిన ముడిసరుకు ధరలు

కరీంనగర్‌లో జ్యోతినగర్, శివ థియేటర్, బొమ్మకల్ బైపాస్ రోడ్డు, రేకుర్తి, అల్గునూర్ చౌరస్తా ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను తయారుచేస్తున్నారు. తయారీకి వినియోగించే ముడిసరకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కొబ్బరిపీచు, రంగులు, కళాకారుల వేతనాలు, విగ్రహాల తయారీకి తీసుకునే ఖాళీ స్థలాలు అద్దె పెరిగాయని, విగ్రహాల తయారీకి ఎక్కువ ఖర్చు అవుతుందని నిర్వాహకులు తెలిపారు. మరికొంత మంది ఇతర ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలను తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు.

మండపాల నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలు

- మండపం వద్ద మహిళలు, యువతులపై ఎలాంటి వేధింపులు జరగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి.
- ప్రజల నుంచి బలవంతంగా చందాలు వసూలు చేయొద్దు
- అధిక శబ్దాలు చేసే మైకులు, ప్రజలకు అసౌకర్యం కలిగించే డీజే సౌండ్ సిస్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- సుప్రీంకోర్టు నిబంధనలు ఉన్నందున రాత్రి పది తర్వాత లౌడ్ స్పీకర్లు బంద్ చేయాలి.
- మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా నీటిబకెట్లు అందుబాటులో ఉంచుకోవాలి.
- ప్రతి మండపం వద్ద నిర్వాహకులు కాపలాగా ఉండాలి.
- షార్ట్ సర్క్యూట్ జరగకుండా నాణ్యమైన తీగలు వినియోగించాలి, అలాగే విద్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేలా చూడాలి.
- వినాయక విగ్రహాల షెడ్డు, వేదికను నాసిరకంగా కాకుండా నాణ్యతతో నిర్మాణం చేపట్టాలి. భక్తులు క్యూ పద్ధతి పాటించేలా బారికేడ్లు ఏర్పాటు చేయాలి
- మండపాలను రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసుకోవాలి.
- కాలనీలు, అపార్ట్‌మెంట్‌లో విగ్రహాలు ఏర్పాటు చేసేవారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి.
- ప్రతి మండపం వద్ద వలంటీర్లుగా ఉండే వారు పేరు, ఫోన్‌నంబర్లు పోలీసులకు ఇవ్వాలి ..

అన్ని రంగాల్లో నగరం అభివృద్ధి

- మేయర్ సునీల్‌రావు



మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ కార్పొరేషన్: నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన తీసుకుపోతున్నట్లు మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. శుక్రవారం నగరంలోని ఐబీ చౌరస్తా, తెలంగాణ చౌక్, బస్‌స్టేషన్ ప్రాంతాల్లో ఐదు చోట్ల ఏర్పాటు చేసిన రూఫ్ హైమాస్ట్ లైట్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాల అభివృద్ధిలో భాగంగా ఐదు జంక్షన్‌లలో రూఫ్ టాప్ హైమాస్ట్ లైట్లను ప్రారంభించడం జరిగిందని అన్నారు. రాత్రి వేళ ప్రజలు ఇబ్బందులు పడొద్దనే నగరంలోని అన్ని జంక్షన్‌లలో రూఫ్‌టాప్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. తమ పాలకవర్గం వచ్చాక దాదాపు 500 మినీ, 50 హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశామని చెప్పారు. డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, కార్పొరేటర్లు వాల రమణారావు, చాడగొండ బుచ్చిరెడ్డి, సరిళ్ల ప్రసాద్, తోట రాములు, నాయకులు ఎడ్ల అశోక్, గందె మహేశ్, ఏవీ.రమణ, పిట్టల శ్రీనివాస్, అబ్బాస్ సమి, బర్కత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ రంగంలో అగ్రగామిగా నిలవాలి

విద్యానగర్(కరీంనగర్): సివిల్ ఇంజినీర్లు అద్భుత నైపుణ్యంతో నిర్మాణ రంగంలో అగ్రగామిగా నిలవాలని సునీల్‌రావు అన్నారు. ఇంజినీర్స్ డే సందర్భంగా శుక్రవారం రాత్రి కరీంనగర్‌లోని శ్వేత హోటల్‌లో కరీంనగర్ కన్సల్టెంట్ సివిల్ ఇంజినీర్స్, ఆర్కిటెక్ట్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గుడిపెల్లి అజయ్‌కుమార్ మాట్లాడుతూ... దేశాభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ముఖ్యమైనదన్నారు. ఏసీసీ చైర్మన్ ఈగల రాజేందర్, కార్యదర్శి గడ్డం హరికిషన్, కోశాధిరి బి.రంజిత్‌కుమార్, సంఘం నాయకులు మర్రి రాజేశం, జీవీ కిషన్, నల్ల లక్ష్మణ్, సబ్బని శ్రీనివాస్, అన్నారెడ్డి, అనిల్, ప్రశాంత్, ప్రమోద్, వెంకటేశ్, సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



డీఈ తిరుపతిని సన్మానిస్తున్న ట్రినిటి యాజమాన్యం



విట్స్ యాజమాన్యంతో ఎస్ఈ గంగాధర్

కరీంనగర్‌రూరల్: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ అన్నారు. శుక్రవారం బొమ్మకల్ బైపాస్‌లోని విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఇంజినీర్స్ డేలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. లక్ష్యాన్ని ఎంచుకుని విద్యార్థులు ముందుకు సాగాలని, విశ్వేశ్వరయ్య ఇంజినీర్‌గా చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈ రాజం, ఏడీఈ నరేందర్, కళాశాల అదనపు డైరెక్టర్ గోవిందరావు, ప్రిన్స్‌పల్ మురళి, ఏవో సుధాకర్‌రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ట్రినిటి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఇంజినీర్స్ డేలో మంచిర్యాల జిల్లా బీఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఇంజినీర్ జి.తిరుపతి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంజినీర్ల చేతిలో దేశభవిష్యత్ నిర్మాణం ఆధారపడి ఉందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పల్ నాగేంద్రసింగ్, పలువురు హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మానవహారం



తెలంగాణచౌక్‌లో అంగన్‌వాడీల మానవహారం

కరీంనగర్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య హెచ్చరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శుక్రవారం కలెక్టరేట్ నుంచి తెలంగాణ చౌక్ వరకు ర్యాలీ అనంతరం మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఐదురోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తోందన్నారు. అంగన్‌వాడీ జేఏసీ యాక్షన్ కమిటీతో చర్చ జరపాలని లేదంటే కమిషనరేట్ కార్యాలయం ముట్టడిస్తామని, డిమాండ్లు పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు పెన్షన్, గ్రాట్యూటీ, కనీస వేతనం, తదితర సమస్యలపై పార్టీ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి, నాయకురాలు భాగ్య, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ. రజిత, డి. రజిత, జిల్లా నాయకులు అనురాధ, అరుణ, విజయ, శైలజ, పద్మ, శారద, భారతి, రాజాదేవి, సంధ్య, ఫరీదా, కరుణ, ధన, జయలక్ష్మి, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు





కరీంనగర్‌కల్చరల్: కరీంనగర్‌లోని కమాన్ దగ్గర వీరబ్రహ్మేంద్ర దేవాలయంలో శుక్రవారం విశ్వకర్మ భగవానుడి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాతసేవ, వేదపారాయణం, మూల విరాట్‌కు ఫల-పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, విశ్వకర్మ పతాక ఆవిష్కరణ, బ్రహ్మోత్సవాల అంకూర్పారణ పూజలు నిర్వహించారు. శ్రీగాయత్రీదేవి సామూహిక కుంకుమార్చనలు చేశారు. ఆలయ చైర్మన్ శ్రీనివాస్, పట్టణ జువెల్లరీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకన్న, ధర్మకర్తలు శ్రీరామోజు నాగరాజు, వేములవాడ రవీంద్రచారి, మియాపురం వీరబ్రహ్మాచారి, అనసూయ రమేశ్, ముత్తుజు సూర్యనారాయణ తదితరులున్నారు.

వివేకానందలో ఫ్రెషర్స్ డే హంగామా



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

కరీంనగర్‌సిటీ: జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులు సరైన ప్రణాళికతో లక్ష్యాలను రూపొందించుకుంటే జీవితంలో ఉన్నతంగా ముందుకు సాగవచ్చన్నారు. ముఖ్యఅతిథి శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి శ్రీరంగప్రసాద్ మాట్లాడుతూ.. కాలానుగుణంగా నూతనంగా ఆవిష్కరించుంటే నేటి పోటీ ప్రపంచంలో ముందు వరుసలో ఉంటామన్నారు. గౌరవ అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, సీఐ దేవేందర్ మాట్లాడుతూ..ఎంచుకునే లక్ష్యాలే మనల్ని ప్రపంచానికి విజేతగా ప్రకటిస్తాయి ఆ లక్ష్యసాధనకు నిరంతరం ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఏసీటీబీ సంపత్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు, ఏవోబీ శ్రవణ్‌కుమార్, బి. రామేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గోపికృష్ణ, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

‘దారం’ జన్మదిన వేడుకలు



గజమాలతో సన్మానిస్తున్న టీఎన్జీవో నేతలు

కరీంనగర్‌అర్బన్: టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టీఎన్జీవో భవన్‌లో వివిధ సంఘాల నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు శాలువా, గజమాలలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, కోశాధికారి ముప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, సహాధ్యక్షులు రాగి శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మిందర్‌సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్‌భరద్వాజ్, కార్యదర్శి నేరెళ్ల కిషన్, మహిళా విభాగం జిల్లా నేత శారద, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల కేశవరెడ్డి, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, నర్సింహారెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సబిత, సునీత, మన్మిత్‌సింగ్, ప్రసాద్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, కోటేశ్వర్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్ హుస్సేనీపురలోని దక్కన్ హైస్కూల్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు లైఫ్‌లైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ చైర్మన్, జనరల్ సర్జన్ డాక్టర్ సీహెచ్.ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో తనతోపాటు గైనకాలజిస్ట్ ఇ.నయని, ఇంటర్నల్ మెడిసిన్ శ్రేయాసిన్హా, ఆర్థోపెడిక్ సర్జన్లు శశికాంత్, వేణుగోపాల్, పిల్లల వైద్య నిపుణుడు విజయ్‌కుమార్, అనస్థీషియాలజిస్ట్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ ఈశ్వర్‌రావు, రేడియాలజిస్ట్ కంచన్, చర్మవ్యాధుల నిపుణురాలు శ్రీచందన రెడ్డి, ఈఎన్‌టీ వైద్య నిపుణుడు సాయిప్రసాద్, యూరాలజిస్ట్ శ్రీకాంత్ బూర్ల, చెస్ట్ ఫిజీషియన్ ప్రవీణ్, మాక్సిల్లో ఫేషియల్ సర్జన్, దంత వైద్యుడు మహేశ్వర్, నేత్ర వైద్యురాలు శ్రీలత పాల్గొంటారని పేర్కొన్నారు. ఉచిత కన్సల్టేషన్‌తోపాటు రక్త, మూత్ర పరీక్షలు ఉచితంగా నిర్వహించి, మందులు అందించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని హుస్సేనీపురలోని 4, 5, 27వ డివిజన్ల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఉద్యమకారుడు మల్లయ్య అంత్యక్రియలు

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలంలోని దుబ్బపల్లిలో ఆత్మహత్య చేసుకున్న తెలంగాణ ఉద్యమకారుడు కుక్క మల్లయ్య అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి. హోంగార్డుగా పని చేసిన మల్లయ్య తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడంతో అప్పటి ప్రభుత్వం సస్పెండ్ చేసింది. దీంతో ఆయన ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. తెలంగాణ వచ్చినప్పటికీ ప్రభుత్వం ఆదుకోవడంలేదని ఈ నెల 5న కరీంనగర్‌లోని అమరవీరుల స్తూపం వద్ద గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఈ నెల 13న మృతిచెందగా గురువారం రాత్రి మృతదేహం దుబ్బపల్లికి చేరింది. శుక్రవారం ఎంపీపీ లక్ష్మయ్య, బొమ్మకల్ సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, జి.శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోజిరెడ్డి, విజయ్‌కుమార్, శేఖర్ మల్లయ్య మృతదేహానికి నివాళి అర్పించారు. ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని జోజిరెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం కుటుంబసభ్యులు మల్లయ్య మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

జనవరి 1న విగ్రహావిష్కరణ

సప్తగిరికాలనీ(కరీంనగర్): ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత కాల్వ నరసయ్యయాదవ్ కాంస్య విగ్రహం 1 జనవరి 2024 ఉజ్వల పార్క్ వద్ద గల యాదవ సంఘం భవనం ఎదుట ఆవిష్కరించనున్నామని, అఖిల భారత యాదవ మహాసభ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు

సంక్షిప్త వార్తలు

దుండు రాజయ్య యాదవ్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లో జరిగిన యాదవ మహాసభ జిల్లా సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం నాయకులు బుస అంజయ్య, కుమార్, చెర్ల పద్మా, సందెవేణి గీతాంజలి, రాజేందర్, కన్నెబోయిన శ్రీనివాస్, గాలి రవి, సందే బోయిన ప్రసాద్, బండి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిరండి

కరీంనగర్‌టౌన్: హైదరాబాద్ తుక్కుగూడలో ఆదివారం నిర్వహించే విజయభేరి సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పార్టీ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడారు. సభకు కరీంనగర్ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో సయ్యద్ అఖిల్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, లయాక్, షబానా మహమ్మద్, నెల్లి నరేశ్, ముల్కల కవిత, ఊరడి లత, తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్(కరీంనగర్): విజయభేరి సభ పోస్టర్లను శుక్రవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకురాలు రేగులపాటి రమ్యారావు ఆవిష్కరించారు. విజయభేరి బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

17న డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ ఎన్నికలు

కరీంనగర్‌స్పోర్ట్స్: రాష్ట్రస్థాయి డెమోక్రటిక్ చెస్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో 17న సప్తగిరికాలనీలోని ఎస్ఆర్ఆర్ హాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నామని కమిటీ సభ్యులు అమిత్ పాల్ సింగ్, దయాబేతి, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు, న్యాయవాది రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసులై, ఐదేళ్ల ఫిడే ఐడీ, రేటింగ్ కలిగి 30 ఏళ్లు నిండినవారై ఉండాలన్నారు. ఓటుహక్కు వినియోగించుకునేవారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసులై రెండేళ్ల ఫిడే ఐడీ కలిగి ఉండి 18 ఏళ్లు నిండినవారై ఉండాలన్నారు.

నేడు ‘సజీవ కిరణాలు’ పుస్తకావిష్కరణ

కరీంనగర్‌కల్చరల్: జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల వారసుల పక్షాన రేపాల నరసింహాలు రచించిన ‘సజీవ కిరణాలు’ పుస్తకాన్ని శనివారం ఉదయం 11 గంటలకు ఆవిష్కరించనున్నామని స్వాతంత్ర్య సమరయోధుల సంఘం బాధ్యులు ప్రకటనలో తెలిపారు. న్యాయవాది, కవి, గులాబీల మల్లారెడ్డి అధ్యక్షతన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ పుస్తకావిష్కరణ చేస్తారని పేర్కొన్నారు.

ప్రైవేట్‌కు రెఫర్ చేసే డాక్టర్లను సస్పెండ్ చేయాలి

కరీంనగర్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాసుపత్రిలో రోగులకు వైద్యం అనంతరం ప్రైవేట్ ఆసుపత్రికి రెఫర్ చేసే వైద్యులను సస్పెండ్ చేయాలని ఆస్పత్రి ఎదుట శుక్రవారం అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగేందర్ మాట్లాడుతూ... వైద్యులు రోగుల కండీషన్ బట్టి ఆసుపత్రిలోని బెడ్‌కు రెఫర్ చేయకుండా బెడ్లు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేయడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. అదేవిధంగా ఆస్పత్రిలో పేయింగ్ రూములు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది వాడుకుంటున్నారని, విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సందీప్, శ్రీకాంత్, అవినాష్, అఖిల్, శ్రీధర్, మల్లికార్జున్, అరవింద్, వెంకటేశ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నియామకం

కరీంనగర్‌స్పోర్ట్స్: సర్దార్ సర్వాయిపాపన్న గీత కార్మిక సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా జిల్లాకు చెందిన గట్టు అనిల్‌కుమార్ నియామకమయ్యారు. ఈమేరకు హైదరాబాద్ సోమాజిగూడలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సంఘం జాతీయ అధ్యక్షుడు జైహింద్ గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షుడు పెంటయ్యగౌడ్ నియామకపత్రాన్ని అనిల్ కుమార్‌కు అందజేశారు. సంఘాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో అనిల్‌ను నియమించామని తెలిపారు. ఈసందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటానని, ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ సంఘం బలోపేతానికి జిల్లా, మండల, గ్రామీణ స్థాయి వరకు కమిటీలు వేస్తానన్నారు. నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గం

కరీంనగర్: ఎస్సీ మాల విశ్రాంత ఉద్యోగుల సంఘం కరీంనగర్ పట్టణ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం కార్ఖానగడ్డలోని అంబేడ్కర్ మెమోరియల్ క్లబ్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్టల స్వామి, ప్రధాన కార్యదర్శిగా రొడ్డ జగదీశ్వర్, కోశాధికారిగా కె.నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులుగా కన్నమల్ల నర్సింహస్వామి, చాతాళ్ల కృష్ణయ్య, గడమల్ల రామానుజరావు, సంయుక్త కార్యదర్శి గంబీరావుపేట అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా 12 మంది ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు, సలహాదారులు రాజేశం, మాడెపు నర్సయ్య, బైరం రాజమల్లయ్య, కోరివి వేణుగోపాల్ తెలిపారు.

శభాష్... స్కౌట్స్ అండ్ గైడ్స్



కరీంనగర్‌స్పోర్ట్స్: కరీంనగర్‌లో శుక్రవారం వైద్య కళాశాలను సీఎం కేసీఆర్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రారంభ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పలు విధులు నిర్వహించి అందరితో శభాష్ అనిపించుకున్నారు.